



# 1

సభాపతి విజయసూచకంగా నన్నుచూచి చిరునవ్వు నవ్వేడు. ఆ నవ్వులోవుండే ఆత్మవిశ్వాసం, గర్వం. ధంభం అన్నీ మేళవించి నన్ను కొంత చిన్నవాణ్ణిగా చేశాయి అని అనిపించింది. ఈనాటికి నేను డిటెక్టివ్ ఇనస్పెక్టరు సభాపతి హేళనకు గురివలసివచ్చింది. సభాపతి నన్నుచూచి ఇంకా అలాగే నవ్వులవర్షం కురిపిస్తున్నాడు. నాకు అతనిలోని విజయగర్వం చూచినప్పటినుండే నా ఉద్దేశంమీద ఉండే అభిప్రాయం ధృఢమౌతూంది. కోర్టులో అపరాధి చర్య చూచినదగ్గరనుండే ఎందుచేతో అపరాధి తనని తానే బలిదానం చేసుకోబోతున్నా డనిపించింది. అందుచేత హత్యాపరాధం అతనిమీద సుళువుగా సభాపతి ఋజువుచేయగలిగేడు. నేను పభాపతి కళ్లల్లోకి చూచేను. "ఏం విలేఖరి మహాశయా యిప్పుడైనా ఒప్పుకుంటావా అపరాధే హంతకుడని" అన్నాడు సభాపతి, ఒప్పుకోనన్నట్లు తలవూపేను. "శిరీష్ తాపట్టిన కుందేలుకు మూడేకాళ్లని పట్టుబట్టికూర్చుంటే ప్రయోజనమేముంది నాలుగువేళ్ళు కనిపిస్తూ ఉంటేను. నేరం సక్రమంగా ఋజువుచేయడమయింది. పైగా అపరాధే తన నేరాన్ని ఒప్పుకుంటున్నప్పుడు నువ్వు అతడు నేరస్తుడుకాదంటే ఏమైనా అర్థముందీ? ఏమైనా అంటే నా అంతరాత్మ అతడు నిర్దోషి అని చెప్తుందంటావు" అన్నాడు కొంచెం వేళాకోళంగా. నాకు ఎంచేతో కోపం వచ్చింది ఆతని మాటలయొక్క అర్థంమీద.

"అయితే ఇనస్పెక్టర్! అపరాధిని ఉరితియ్యక మానరన్నమాట" అన్నాను. నిశ్చయంగా అన్నాడు సభాపతి.

"సరే" అని లేచాను. సభాపతి నవ్వుతూ అన్నాడు పాపం యీనాడు 'హెరాల్డు' ముఖ్యవిలేఖరి శూన్యహస్తాలతో పత్రికా కార్యాలయానికి వెళ్ళాలనుకుంటాను. నేను ఏమీ సమాధానం చెప్పలేదు. తలంతా ఆలోచనతో నిండిపోయింది. ఆలోచిస్తూ పోలీసు ఆఫీసునుండి పైకివచ్చాను. ఉన్నపళంగా ఆకలివేసింది. సరే "కెఫే అజాద్"కి వెళ్ళి కొంచెం ఏదైనా కడుపులో పడేస్తేనేగాని ఆత్మారాముడు చల్లబడడని హోటలుముఖంగా ప్రయాణం చేసాను. హోటల్లో కాలుపెట్టేసరికి పదిగంటలుకొట్టింది. లైట్లన్ని దివ్యంగా వెలుగుతున్నాయి నేనింకా కుర్చీలో చతికిలపడ్డానో లేదో "టైమ్సు"ప్రతి ఒకటి పట్టుకొచ్చి నాప్రక్క కుర్చీలోనే ఉపవిష్టుడయ్యేడు కెంటరు దగ్గరున్న మేనేజరు. మేనేజరు ముఖబావం నన్ను ప్రశ్నిద్దామన్నట్టుగా ఉంది. "శిరీష్‌బాబూ ఈ టెలిఫోన్ ఎక్స్ఛేంజి అమ్మాయి హత్యగురించి గత రెండు రోజులబట్టి జరుగుతున్న విచారణ ముగిసి అపరాధికి ఉరిశిక్ష విధించడమైందికాదూ అన్నాడు"? ప్రశ్నపూర్వకంగా. ఔనన్నట్లు తలూపేను అంతటిలో అతని ప్రశ్నలు పూర్తి అవుతాయనుకొని, దీనిగురించి మీకేమీ తెలియదూ? అన్నాడు. ఇంక అతను నన్ను ప్రశ్నలతో ముంచెత్తుతాడన్న భయంచేత నాకీవిషయం ఏమీతెలీదు అన్నా. "టైమ్సు" ప్రతి అతనిచేతుల్లోంచి తీసుకుంటూ ఈలోగా లోపలినుంచి కబురువస్తే మేనేజరు లోపలికివెళ్ళాడు. నేను తాపీగా



'అపరాధికి ఉరిశిక్ష విధించడమైనదికాదూ!' అన్నారు మేనేజరు పేపరు విప్పి "హత్యాపరాధం" అన్న శీర్షికలేసి చదవడం ప్రారంభించాను. జనవరి అరవై రెండవ తారీఖున తెల్లవారుజామున నేషనల్ పార్కు మలుపులో శోభ అనే అమ్మాయి దురంతంగా హత్యచేయబడింది. చనిపోయిన యాపెకు ఇరవైరెండు వత్సరములు. ఆమె టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో పనిచేస్తున్నది. ఆమె డ్యూటీ నాలుగు గంటలకు ముగియగానే రోజూ ఆమె నడచి తన యిల్లుజేరుకోవడం అలవాటు. ఆ దుర్దినమునకూడా అలవాటు ప్రకారం బయటుదేరితే ఈ హత్యకు గురియైంది. హంతకుడు ఆమెను ప్రేమించిన యువకుడు. వారిద్దరిమధ్య అనురాగంకలదని అందరి సాక్షుల వాఙ్మూలమువలన తెలియవచ్చుచునేయున్నది. కాని ఇంతటి దారుణహత్య ఆతడు చెయ్యటానికి కారణమంతగా కనిపించుటలేదు, కాని ప్రాసిక్యూషన్ సేకరించిన సాక్ష్యమువలన యీ హత్యకు కారణం ఆపె అంతకుముందు కొన్నిదినముల నుండి ఇంకొకరిమీద ప్రేమ మరల్చుటవలన యీపని అతడు చేసియుండెనని న్యాయస్థానంలో ఋజువైంది. ఈ కేసునందు పట్టుదలతో పనిచేసిన చీఫ్ డిటెక్టివ్ ఇనస్పెక్టరు సభాపతి చాల ప్రశంసనీయుడు. అపరాధి కోర్టులో తానుదోషినని అంగీకరించాడు. అందుమూలమున న్యాయపతి అతనికి ఉరిశిక్ష విధించడమైనది. హత్య రివాల్వరుమూలమున చేయబడినది. రివాల్వరు మాత్రం దొరకలేదు. లైసెన్సు పొందినవారలపేర్లను సోదాచేయగా కూడా దొరకడం దుర్లభమైంది. రివాల్వర్లమ్మే షాపులను సోదాచేసినప్పుడు డర్మన్ బ్రదర్స్ ఒక రివాల్వరు దొంగతనము చేయపడినదిగా తెలియవచ్చినది. మృతకళేబరం మీద దొరకిన గుండ్లు ఆ రివాల్వరునకు సరిపోయినవగుటచే ఆ దొంగలింపబడిన రివాల్వరుచేతనే అపరాధిహత్య గావించెనని రూఢియైనది.

అ ప్రతి అలాగే చేత్తోపట్టుకొని ఆలోచిస్తూ కూర్చున్నాను. నాకు ఎందుచేతో హంతకుడు అపరాధికాడని లోపల బాధిస్తూంది, నిష్కారణంగా ఒక అమాయకజీవి తనని ఆత్మార్పణ చేసుకోబోతున్నాడని విచారం కలిగేది. ఏమైనాసరే ఒకసారి అపరాధిని చూద్దామని సెంట్రల్ జైలుకు రాత్రే బయలుదేరాను. 'ఏం శిరీష్ ఇలా వచ్చావు' అన్నాడు. జాన్ లూయీ సెంట్రల్ జైల్ జైలరు. నే వచ్చిన విషయమంతా చెప్పాను. అపరాధిని ఎలాగైనా ఈ రాత్రి చూడాలన్నాను. లూయీ నా చేతులు రెండూ పట్టుకొని ప్రాధేయంగా అన్నాడు. శిరీష్ ఈ విషయంలో నన్ను నువ్వు క్షమించాలి. అపరాధిని ఎవరు చూడ్డానికి వచ్చినా చీఫ్ డిటెక్టివ్ ఇనస్పెక్టరు సభాపతి అనుమతి లేనిదే చూడ్డానికి వీల్లేదని ఉత్తరువైంది అన్నాడు. భాయీ శిరీష్ ఇందులో సత్యమేమంటే నువ్వు ఇక్కడకు ఎలాగా వస్తావని తెలిసే సభాపతి ఇలా ఉత్తరవుచేసాడన్నాడు. నెమ్మదిగా లూయీ ఈ విషయం చెప్పినందుకు నా కృతజ్ఞతా వందనాలర్పించి నేషనల్ పార్కు ముఖంగా దారితీసెను, సభాపతి నన్ను అరికట్టడానికి ప్రయత్నంచేస్తున్నాడన్న విషయం లూయీ మూలంగా తెలుసుకున్నా. ఒక విషయంలో నా తురుపు ముక్కని పనిచెయ్యకుండా చేసాడు. కాని త్రోసి రాజు అటకట్టు అనిపించగలదేమో చూస్తానని దృఢనిశ్చయంలో. బయలుదేరాను హత్యాపరాధం విషయమై ప్రయత్నిద్దామని. ఏమైనా ఆరాత్రి అప

రాదియొక్క నిజస్వరూపం తేల్చుకోవాలని నిశ్చయించుకున్నాము. సరే టెలిఫోన్ ఎక్స్చేంజి ఆఫీసునుండి వాకబుచేసుకుంటూవస్తేమేలని ఆఫీసుదిక్కు నడక ప్రారంభించాము. దూరాన్నుంచి క్లాక్‌టవరు పండ్రెండుకొట్టింది.

## 2

'ఏం శిరీష్ మహాశయా ఇలావచ్చేవు' అంది సుశీలా దేవి ఛీఫ్ ఆపరేటర్. ఇక మిగతా విషయాలతో కాలం వ్యయం చెయ్యడం ఇష్టంలేక అన్నానా "సుశీలాదేవీ" చనిపోయిన శోభాదేవి విషయం మీకేమైనా తెలుసా?" అన్నా. నా ప్రశ్నకు ఆమె కొంచేపటివరకు ప్రత్యుత్తర మియ్యలేదు. "శోభ ఇక్కడ ఎక్ఛేంజి ఆపరేటర్‌గా పని చేస్తూ ఉండగా యీ దారుణ హత్యకు గురైంది"అంది, ఆమె 'ఆ విషయం గురించి నాకు తెలుసు. కాని ఆమె వ్యక్తిగత విషయా లేమైనా మీకు తెలుసా?' అన్నాను. ఆమె తల రెండుసార్లు యిటూ అటూ త్రిప్పింది తన కేమీ తెలియనట్లుగా, సరే ఇక్కడకూడా మనం వెనక్కి వెళ్లవలసి వచ్చిందిగదా అని నెమ్మదిగా లేచి ఆమెకు నా కృతజ్ఞతా వందనా లర్పించి పైకివస్తున్నా. నేను గేటు దాటలేదింకా, ఆఫీసునుంచి కుర్రా డొకడు పరిగెత్తుకొచ్చి "బాబూ సుశీలాదేవిగారు" పిలుస్తున్నా రన్నాడు.

సరే అని ఆమెదగ్గరకు మళ్ళా వెళ్లేను. ఆమె నాకు వారి ఎసోసియేషన్ ఆహ్వాన పత్రిక ఒకటి ఇవ్వడానికని పిలచింది. నా ఆతురత అంతా నీరైపోతూ వచ్చింది. ఏదో శోభాదేవి విషయమై చెప్పడానికని పిలచింది అనుకున్నాను. కాని తీరా నే వెళ్లినతరువాత నా కిచ్చిన విషయం వారి ఎసోసిఏషన్ ఆహ్వానపత్రిక, ఆమె ఆ పత్రిక యిస్తూ "శిరీష్ మహాశయా, మీరుమాత్రం మా ఎసోసిఏషన్ తాలూకు కార్యక్రమం కొంచెం ఎక్కువగా ప్రచురించండేం" అంది. ఇలాగ ఇది మొదటిసారిగాదు ఆమె నన్ను కోరడం. కారణమేమంటే ఆమె ఆ సంఘానికి కార్యదర్శి. నేను విసుగ్గా రెండడుగులు వెనక్కివేసేను. "సుశీలాదేవీ సెలవు" అని ఇంకొక ఆపరేటరు ఆమె డ్యూటీ అయిపోవడం మూలాన్న పైకి వెళ్లిపోతూంది.

"అన్నట్లు శిరీష్ మహాశయా! విమలకు శోభకు మధ్య



విమలాదేవీ! మీకు శోభ ఎప్పటినుంచి తెలుసు?

స్నేహం ఎక్కువ" అంది సుశీల, విమలెవ్వరన్నా? ఇప్పుడు సుశీలాదేవీ శెలవని వెళ్తున్న ఆమె అంది. నేను మరి యింక ఒక అరసెకండుకూడా ఆగక ఆమెవెనకాల వెళ్లేను ఆమె గేటు దాటుతూ ఉండేసరికి కలుసుకున్నా. "విమలాదేవీ" ఒక్క విషయం. క్షమించండి అన్నా. ఆమె ఆ నామాట విని ఆగింది. "విమాలాదేవీ" నా పేరు శిరీష్, నేను "హెరాల్డు" పత్రికకు ముఖ్య విలేఖరిని. మీ దగ్గర శోభాదేవి విషయమై కొంచెం తెలుసుకుందామని వచ్చేను," అన్నాను. ఆమె నాకు నమస్కారం చేసింది, నాలాడ్జి ఇక్కడే ఉంది, మీరు అక్కడకువస్తే నే చెయ్యగల సహాయం చేస్తానంది ఆమె. నేను ఆమెవెనకాలే ఆమెలాడ్జికి వెళ్లేను. దీపంలో ఆమె ముఖం చూచేను. ఆమె అంత అందగత్తె కాకపోయినా. ఆమెలో ఉండే నాజూకు ఆమెకు మంచి అందాన్ని చేకూరుస్తూంది. చామనఛాయ అయినప్పటికి ఆమె విశాల నయనాలలో ఒక అకర్షశక్తి ఉందని గ్రహించ కలిగేను. ఆమె కున్నవి రెండు గదులు. ఒకటిడ్రాయింగు రూముక్రింద ఉపయోగించుకుంటుంది, రెండవది తక్కిన వాటికి ఉపయోగించుకుంటుంది. నేను ఒక పదిహేను నిముషాలు ఆలోచిస్తూ చూర్చున్నా. ఈ లోపులో ఆమె తన దుస్తులను మార్చుకొని వచ్చి ఫ్లేస్కులో ఉన్న పాలు నా కొంచెం యిచ్చి తను కొంచెంత్రాగి నే వచ్చిన పనివిషయమై ప్రశ్న వేసింది. ఆమెకు నా ప్రశ్నలకు ప్రత్యుత్తర లిమ్మని కోరెను.

"విమాలాదేవీ! మీకు శోభ ఎప్పటినుంచి తెలుసు" అన్నా.

"శోభా నేనూ ఒక్కసారే ఎక్స్ఛేంజి ఆఫీసులో ప్రవేశించేం. ఇప్పటితో నాలుగు సంవత్సరాలలో మే మిద్దరం ప్రవేశించేం. ఆనాటనుండి ఆమె చనిపోయే దినం వరకు మా యిద్దరి సీట్లు ఆఫీసులో ఒకరి ప్రక్క ఒకరిది ఉండేవి. అంచేత నేను శోభా ఎప్పుడూ కలిసి మెలిసి అక్కచెల్లెళ్ళకంటే ఎక్కువగా ఉండేవాళ్ళం" అంది ఆమె,

"ఆమెకు ఎవరైనా విరోధులున్నారా?" అన్నాను. "లేదండి" అంది ఆమె, "శోభ చాలా కలసికట్టుగా తిరిగే మనిషి. తను కష్టదశలో ఉన్నప్పటికి అవతల వారికి నొప్పికలిగించకుండా వాళ్ళని సంతోషపరచే స్వభావం కలమనిషి" అంది ఒక దీర్ఘ విశ్వాసం విడుస్తూ.

"అపరాధిగురించి మీకేమైనా తెలుసా?" అన్నాను.

"అపరాధి అంటే శోభను హత్యగావించిన అతనేనా?" అంది,

ఔను అన్నా. అపరాధిపేరు ప్రసన్నరావు, శోభ అతణ్ణి మొదట కలుసుకోవడం యీ గదిలోనే. అతను ఇన్సూరెన్సు ఏజంటుగా పనిచేస్తూ ఉండేవాడు. ఒక రోజున అతను నా దగ్గరకువచ్చేడు. నే నేమైనా జీవిత భీమా చేస్తానేమో అని. అప్పుడు శోభకూడ ఇక్కడ ఉంది, ఆ రోజునించి మేం ముగ్గురం కలుసుకొంటూ ఉండేవాళ్ళం. శోభ అతణ్ణి చాలా గాఢంగా ప్రేమించింది. ఆతడుకూడా ఆమెను అలాగే ప్రేమించేడు. ఆమె హత్య చెయ్యబడకపోతే వా రిద్దరికి ఇప్పుడు వివాహమై యుండేది," అంది. నేను మాట్లాడలేదు. తిరిగి ఆమె చెప్పడం ప్రారంభించింది.

"పాపం ప్రసన్నం చాలా అమాయకుడు. అతని హృదయంలో పరుషమైన మాటలికూడా తావుండేది కాదు. అటువంటి అతను గాఢంగా ప్రేమించిన శోభను హత్యచేసేడనడం చాల అవివేకమైన సంగతి. శోభ అతని జీవితంలో ఒక శోభను ప్రసరింపజేసింది. ఆతడు నిర్దోషి" అంది ఆమె, (మిగత 55-వ పేజీలో)



పీడు అదేవిట్రా? రేడియో మెళ్ళో కట్టుకు బయ ల్దేరాడేమిటి?

ఆ బిచ్చగాడు: ఇన్నాళ్లు పాడిపాడి నా గొంతు పోయింది. ఇది లేలికగాదట్రా?



టింబర్ డిపో వ్యాపారి: రాత్రి అంతా ఒక పెద్ద దూలంలాగ నిద్రపోయాను.

అతడి భార్య: అవును. రంపంతో కోయబడుతూ వున్న దూలంలాగ.

# టెలిఫోన్ గర్ల్ హత్య

(22.వ పేజీ తరువాయి)

"శోభ అటు తరువాత ఎప్పుడైనా ఇంకొకరిమీద తన అభిమానాన్ని మరల్చుకొందా" అన్నాను.

"లేదు, ఆమెప్రేమ చాలా గాఢమయినది" అంది ఆమె.

"మరి కోర్టువిచారణ సమయంలో ఎందుచేత మీరన్న మాటకి వ్యతిరేకమైన సాక్ష్యంవచ్చింది" అన్నాను.

"శోభ తను పోవకపూర్వం రెండునెలలనుంచి ఇంకొక యువకునితో కలిసి తిరుగుతూ ఉండడంమాట వాస్తవం. అతడు ఆమె పెత్తల్లికుమారుడు. ఈవిషయం ప్రసనాన్నికికూడా తెలుసును. ప్రసన్నాన్నీ అతడు "బావగారని" కూడా పిలుస్తూ ఉండేవాడు. అతడు ఇప్పుడు జపానులో పోర్సిలైను వ్యాపారానికి సంబంధించిన విషయముపై రిసెర్చి చెయ్యడానికని వెళ్లిపోయేరు. పోలీసు వారికి అతడు శోభను ప్రేమించినవాడని భావించి, ప్రసన్నం యీర్ష్యాపూరితుడై శోభను హత్యచేసేడని అనుమానం కలిగింది" అన్నది,

"కాని ప్రసన్నంకూడా తాను నిర్దోషి అని అనలేదే?" అన్నాడు.

"శోభపోయిన రాత్రినుండి ప్రసన్నానికి తన శరీరంమీద చైతన్యంలేదు, ఇప్పుడతడు ఒక జీవచ్ఛవం. అంచేత అతడు తాను నిర్దోషినని వాదించలేదు" అంది, విమల కళ్లనీరు తుడుచుకుంటూ. "శిరీష్ మహాశయా! వారి ప్రేమజీవనం తెలిసిన నాకు వారిమధ్య విడిబాటులో ఉండే కష్టాన్ని తెలుసుకోగలను. ప్రసన్నం తనప్రేమకి బలిదానం ఇసుకుంటున్నాడు" అంది ఆమె. నేను కొంతవరకు మౌనంగానే వున్నాను.

"అయితే విమలాదేవీ! ఇక్కడనుంచి నా ప్రశ్నలకు మీరు సమాధానం కొంచెం జ్ఞాపకం తెచ్చుకొని ఇవ్వండిఅన్నాను. ఆమె తల "సరే" నన్నట్లు త్రిప్పింది.

"శోభ చనిపోయిన రాత్రి మీరుకూడా ప్రక్కనే ఉన్నారా?" అన్నా.

"ఆరాత్రి మేం యిద్దరమే మా సెక్షనులో పనిచేస్తున్నాము" అంది.

"ఆరాత్రి "కాల్సు" ఏమైన ఎక్కువగా ఉన్నాయా?" అన్నాను.

"మీరు బాగా జ్ఞాపకంచేసేరు. ఆరాత్రి శోభ అంది. "విమలా ఏమిటివాళ ఎప్పుడూలేని తీరిక కలిగించేరు మనకు యీ పురజనం" అని అంది వేళాకోళంగా. ఆరోజున మాకు చాలా తక్కువకాల్సు వచ్చేయి" అంది ఆమె.

"కాల్సుగాని వచ్చినప్పుడు మీరు ఆమెప్రక్కనే ఉన్నారా లేక మధ్యమధ్య ఇటుఆటూ మీరు పైకిగాని వెళ్లేరా!" అన్నా.

"లేదు ఆమెను విడచి వెళ్లలేదు" అంది ఆమె.

"ఈప్రశ్నకి కొంచెం జాగ్రత్తగా నమాధానం ఇవ్వండి. జ్ఞాపకం తెచ్చుకోండి" అన్నాడు. ఆమె కొంచెం సేపు మౌనంగా వుండి అంది.

"ఉండండి, ఔను నేను రెండున్నర గంటలకు



సభాపతితో ప్రసంగించేను...

కొంచెం పాలు త్రాగుదామని వెళ్లేను" అంది. "మీరు తిరిగి ఎంతకాలంలో వచ్చేరు" అన్నా.

"పది నిముషాల్లో వచ్చివుంటాను" అంది ఆమె.

"ఈలోపల ఏదైనా కాల్‌గాని శోభ అందుకుందా?" అన్నా.

విమల వంగే ఆలోచించింది. "అవును శిరీష్ మహాశయా! నేలేకపోవడం మూలాన ఆమె కాల్‌ని కనెక్టు చేసి తను తన రిసీవర్‌తో ఫోనులో జరిగే సంభాషణ ఏదో లాభంగా వింటూంది. ఇంతలో నేను వచ్చేను. ఆమె తన రిసీవరును అలాగే పట్టుకొని పొరపాటున నన్ను పిలచింది. వెంటనే ఫోనులో సంభాషణ ఆగిపోవడం తిరిగి ఎక్ఛేంజి ఆఫీసుకు కాల్‌ని కనెక్టుచేసిన ఆపరేట రెవరని ప్రశ్నవచ్చింది. అసలుపేరుచెప్పడం అనవసరం. కాని శోభ తనపేరు చెప్పింది" అంది విమలా దేవి.

"అయితే విమలాదేవీ" ఆఫోనులో జరిగిన సంభాషణ శోభ విన్నదికదా మీకేమైన చెప్పిందా?" అన్నా. "ఏదో వ్యాపారస్తులు కాబోలు మాట్లాడుతున్నారు అంది. అంతా షేర్సు, స్టాక్సుమీద జరిగిందట సంభాషణ. ఏవేవో టేక్సువేస్తున్నారనీ, అంచెత వాటిని వెంటనే చూడాలనీ" నాకు శోభకూ ఏమీ బోధపడలేదు. అంది విమల'' సరే క్షమించండి, మీకు శ్రమఇచ్చినందుకు"అని పైకివచ్చేను. తిన్నగా శరవేగంతో టెలిఫోను ఎక్ఛేంజి ఆఫీసుకు చెరుకున్నాను. "సుశీలాదేవీ నన్ను చూచి మళ్ళా వచ్చారేం అంది. "సుశీలాదేవీ జనవరి 22 వ తారీఖున రాత్రి 2½ 2-40 నిముషములమధ్య జరిగిన కాల్‌గురించి కొంత విషయం కావాలి. మీరు సహాయంచెయ్యాలన్నా. ఆమె ఒక లావుపాటి పుస్తకంతీసి నాముందర పెట్టింది. కాల్ బుక్‌చేసిన నెంబరుచూసేను- నెంబరు చూసేసరికి నాకు ఆశ్చర్యంవేసింది. ఇంకఆలశ్యంచెస్తే లాభంలేదని సుశీలా దేవికి నా కృతజ్ఞత తెలుపుకొని ఆఫీసుపైకి వచ్చేను.

టేక్సీ ఒకటి వెంటనేవేసుకుని నేను ఫైనేన్సు మినిస్టరుయింటికి వెళ్లేటప్పటికి, తెల్లవారుఝాము ఐదుగంటలు వినిపించేయి. టేక్సీని వెంటనే పంపివేసి నేను భవనంలో ప్రవేశించేను, అమాత్యుని స్టడీరూమునుంచి వెల్తురు గా ర్డెనులోకి ప్రసరిస్తూంది. ముందున్నహాల్లోకివెళ్ళి అమాత్యుని గదితలుపుమీద నెమ్మదిగా తట్టేను. అమాత్యుడు తలుపుతీసి నన్నుచూచి నిర్ఘాంతపోయేడు. రాత్రల్లా నిద్ర లేదేమో కళ్ళన్ని ఎఱ్ఱబారిఉన్నాయి నాకు. "ఏం శిరీష్ ఇలావచ్చేవు?" అన్నాడు ఆశ్చర్యంగా.

నేను తలుపులోపలవేసి అమాత్యునికి ఎదురుగా నిలుచున్నా. అతనికి నా చర్య ఏమీబోధపడలేదు. "మీరు క్షమించాలి నన్ను. నేను వచ్చినపని కొంచెం కష్టమైనది" అన్నా. అమాత్యుని ముఖంలోఉన్న మందహాసం అంతరించింది. "శిరీష్ నువ్వు ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా" అన్నాడు ఫైనేన్సు మినిస్టరు.

"ఆ తెలుసు. ఒక అమాయకజీవిని హత్యచేయించి, ఇంకొక అమాయకజీవి ప్రాణాల్ని ఉరితీయించడానికి సమకట్టిన మహాశయుని నాకు తెలీక ఇంకెవరికి తెలుసు అన్నా."

ఆతని ముఖవర్ణం యీ మాటలతో మారిపోయింది.

"అమాత్యా నేచెప్పింది పూర్తిగా విను. బడ్జెటుసెషను ఏప్రెల్లో జరుగుతుంది. కాని నువ్వు యింతకుమునుపే ఏమేమిచెయ్యాలో అన్నీ నిర్ణయించుకున్నావు. ఏ స్టాక్సుమీద, ఏ షేర్సుమీద నువ్వు టేక్సువేయతలచిందీ అప్పుడే నువ్వు నిర్ణయించుకున్నావు. గత జనవరి 22 వ తేదీని నువ్వొక ఆసామీతో యీ విషయంగురించి రాత్రి 2½ గంటలకు ప్రసంగించేవు. నువ్వు ప్రసంగించినవ్యక్తి ఎవరో నాకిప్పుడు తెలుసు. మొదటినుంచీ ఎన్నికల్లో నీకు అండగానిలచి తన లక్షలను నీ విజయంగురించి ఖర్చుపెట్టిన వర్తకశ్రేష్ఠుడిపేరు నీకువేరే నే చెప్పనక్కర్లేదు.

అమాత్యునిముఖంలో నెత్తురుచుక్కలేదు. "నువ్వు వేటివేటిమీద టేక్సువేయడానికి నిశ్చయించేవో అతనికి చెప్పేవు యీలోపులో అతని షేర్సుస్టాక్సు అన్నీ లిక్విడ్‌ను నీలోకి మార్చుకునేందుకు అవకాశం కలగనీయడానికి. ఇంతాఆలోచించేవుకాని అమాయకులైన ప్రజలకి ఎంత హానిచేస్తున్నదో నువ్వు గ్రహించలేకపోయేవు. సరే ఇంతటితో అయిపోతే ఎంతో బాగుండియుండును. నువ్వు చాల అదృష్టవంతుడవై యుందువు. కాని నీ దురదృష్ట



జైలుదగ్గరికి వెళ్ళి వచ్చేను...

వశాత్తు ఊరుకోక టెలిఫోను ఎక్స్ఛేంజిలో పనిచేస్తున్న శోభ అన్న ఆపరేటరు మీ సంభాషణ విన్నదన్న సంగతి ఆ అమ్మాయి "విమలా" అన్న పిలుపువల్ల నువ్వు గ్రహించి వెంటనే ఏ కాల్ కనెక్టుచేసిన ఆపరేటరు ఎవ్వరని ప్రశ్నించి శోభ అని తెలుసుకున్నావు. తరువాత విషయం అంతా సూక్ష్మంగానే సాగించేవు. పాపం అమాయకురాలు మీ సంభాషణ తెలుసుకునేటంత జ్ఞానంలేదన్న సంగతైనా నువ్వు గ్రహించలేకపోయేవు. నీ ఆందోళనలో తెలీక ఆమెను హత్యచేయించేవు "నేషనల్ పార్కు యొక్క మలుపులో". సభాపతి అవివేకంవల్ల నిష్కారణంగా ఒక అమాయకజీవిని ఉరితియ్యబోతున్నారు. నిజమే ఇంత హోదాలోవున్న నిన్ను అనుమానించడానికి గుండెలెవరికుంటాయి"? అన్నాను. అమాత్యుడు గొంతుక తడి ఆరిపోయింది. "నే చెప్పినవిషయంకాదని ప్రయోజనం లేదు'' అన్నా అతని స్థితిచూచి.

"శిరీష్! నువ్వు చెప్పినదంతా నిజమే. నా ఆందోళనలో తెలియక ఆమెను హత్యచేయించేను" అన్నాడతను.

"ఇప్పుడేం చెయ్యమంటావు శిరీష్ నన్ను?" అన్నాడు ప్రాధేయంతో.

నాకు అతనిస్థితిమీద జాలివేసింది. "అమాత్యా! శోభ ఎలాగు మరణించింది. ఇప్పుడు ప్రసన్నాన్ని నువ్వు ఉరిశిక్షనుండి విముక్తిచేయించాలి. నీకున్న పలుకుబడి ఉపయోగించి అతనికి "మేర్సీ" ఇప్పించు. రెండవది మేర్సీ వచ్చిన తక్షణమే నువ్వీపదవినుండి రాజీనామాయిచ్చి నిష్క్రమించు'' అన్నాను. "అయితే శిరీష్ నువ్విది ప్రచురించనని వాగ్దానమిస్తావా?'' అన్నాను ఆతురతతో.

"అలాగే" అన్నా.

మూడురోజులైన తరువాత నాగదికి కాల్వచ్చింది. "ఎవరది" శిరీష్! "నేను'' అన్నాడు అమాత్యుడు.

"ప్రసన్నానికి 'మెర్సీ' వచ్చింది. నేను నా రాజీనామా రేపు అందజేస్తున్నా'' అన్నాడు. రిసీవరు క్రిందపెట్టేను.

వెంటనే ఆఫీసుకువరిగెట్టి యీ రెండువార్తలు హెడ్ లైన్సుచూచుకొని పైకివచ్చేను. పబ్లిక్ బూత్దగ్గరకు వెళ్ళి సభాపతికి ఫోనుచేసేను. "శిరీష్ నువ్వామాట్లాడుతున్నావు?" అన్నాడు సభాపతి.

"ఇనస్పెక్టర్సాబ్, అపరాధి విడుదలౌతాడు. తెలుసునా" అన్నా "నువ్వొకసారి ఇక్కడికిరా" అన్నాడు ఇనస్పెక్టరు గాభరాగా. శిరీష్ చాలా అగమ్యంగాఉంది. మేర్సీవచ్చింది అపరాధికి" అన్నాడు. "కాని నీకీవార్త ఎలా తెలిసింది నాకన్నముందుగా?" అన్నాడు. నేను చిరునవ్వునవ్వేను. ఈలోపల ఆఫీసుకుర్రాడు "హెరాల్డు" ప్రతి ఒకటి పట్టుకొచ్చి సభాపతికిచ్చేడు.

"శిరీష్ ఏమిటి ఫైనాన్సుమినిస్టరురాజీనామా!" అన్నాడు.

అతనికి ప్రత్యుత్తరం నా చిరునవ్వు.

---

ఈ కథలోని పాత్రలన్నియ్యు కేవలము కల్పితములు.

-- రచయిత.

---



ఆమె : నీవు నా కిచ్చినవన్నీ వాపసు చేయబోతున్నాను జాగ్రత !

అతడు : దయచేసి ముద్దులతో ప్రారంభించు.